andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.7 : కనిష్ఠం 19.5

నిర్మల్ జిల్లా వార్తలు

8

గురువారం 14 నవంబరు 2024



నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు


నిర్మల్ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 గురువారం నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలీ తెలిపారు. భాగ్యనగర్ గ్రంథాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. 15 శుక్రవారం పుస్తక ప్రదర్శన, 16 శనివారం అంబేద్కర్‌భవన్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 17 ఆదివారం డిగ్రీ విద్యార్థులకు క్విజ్, 18న సోమవారం చిత్రలేఖనం పోటీలు జూనియర్, సీనియర్‌లకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19 మంగళవారం మహిళలు, బాలింతలకు ముగ్గుల పోటీలు, 20 బుధవారం ముగింపు సమావేశం గ్రంథాలయంలో ఉంటుందన్నారు.



నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

- నిన్నా మొన్నటి వరకు బ్యాంక్ పూచికత్తు మెలికతో ముందుకు రాని మిల్లర్లు
- అందుకే జిల్లాలో ఆశించిన స్థాయిలో జరగని కొనుగోళ్లు
- ఈ ఏడాది 1.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేసింది కేవలం 400ల మెట్రిక్ టన్నులే
- రెండు రోజుల క్రితం వరకు జరగని మిల్లుల కేటాయింపు
- ఎంఎస్‌సీ ధర కంటే క్వింటా ధాన్యంపై రూ. 230 తక్కువకు కొనుగోలు చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులు
- డబ్బులు తక్కువ ఇస్తున్నా ధాన్యం తక్షణమే కొనుగోలు చేస్తుండడంతో దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- తాజాగా బ్యాంక్ గ్యారెంటీకి 12 మంది మిల్లర్ల సుముఖత
- ఇకనైనా ఎటువంటి ఇక్కట్లు లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలంటున్న రైతులు

నిర్మల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం శ్రమించి పండించిన పంటను చివరికి అమ్ముకుని సొమ్ము చేసుకునే సమయానికి రైతన్నకు అన్ని అవాంతరాలే ఎదురవుతున్నాయని చెబుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఒక లక్ష 30 వేల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో దొడ్డు రకాలు 60 వేల ఎకరాల్లో సాగుచేయగా సన్నరకాలు 70 వేల ఎకరాల్లో సాగుచేసినట్లు అధికారులు చెబుతున్నారు. కాగా రైతులు సాగు చేసిన ఈ వరి పంట ద్వారా ఈ ఏడాది వచ్చే దిగుబడిలో కొనుగోలు కేంద్రాలకు 1.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లావ్యాప్తంగా 269 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జిల్లావ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలకు ధాన్యం కుప్పలు తెప్పలుగా వచ్చి చేరుతున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ఆశించిన స్థాయిలో సాగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కేవలం జిల్లాలో 400ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారులు లెక్కలు చెబుతుండడంతో బయట వినిపిస్తున్న ఆరోపణలకు ఈ లెక్కలు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండడంతో దళారులు ధాన్యం సేకరణపై దృష్టి సారించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్‌సీ ధర కాకుండా రూ. 230 తక్కువకు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకే వెళ్లి కొనుగోలు చేస్తున్నప్పటికీ పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



బ్యాంక్ పూచికత్తు ఇవ్వకనే కొనుగోళ్లు ఆలస్యం

తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన కొత్త నిబంధనతో కొంతమంది మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసేందుకు నిన్న మొన్నటి వరకు బ్యాంక్ గ్యారంటీ ఇవ్వకపోవడంతో కొనుగోలు కేంద్రాలకు మిల్లుల కేటాయింపు జరుగలేదని చెబుతున్నారు. ఆయా మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మిల్లుల కేటాయింపు చేయకపోవడంతోనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో జరుగలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లర్లు ఎంత ధాన్యం కొనుగోలు చేస్తారో దానిపై 10 శాతం బ్యాంక్ పూచికత్తును ప్రభుత్వానికి ఇవ్వాలని నిబంధన ఉండడంతో నిన్న మొన్నటి వరకు మిల్లర్లు ఆశించిన స్థాయిలో ముందుకు రానట్లు తెలిసింది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందని విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించడంతో పాటు రైతులను ఇబ్బంది పెట్టే మిల్లర్లపై ఎస్మా ప్రయోగించేందుకు కూడా సిద్ధపడాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో తమ పంథా మార్చుకున్న మిల్లర్లు జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేందుకు 12 మంది మిల్లర్లు 10 శాతం బ్యాంక్ గ్యారంటీని ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం దళారుల పాలు

ప్రస్తుతం వరి పంట చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ధాన్యం కుప్పలు తెప్పలుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి చేరుతోంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతూ ఉండడంతో ఈ ధాన్యం సేకరణపై దళారుల కన్నుడినట్లు చెబుతున్నారు. ఈ దళారులు క్వింటాల్ ధాన్యానికి రూ. 200 నుంచి రూ. 300ల ఎంఎస్‌పీ కంటే తక్కువ ధర చెల్లించి కొనుగోలు చేస్తూ లక్షల రూపాయలు కొల్లగొడుతున్నట్లు చెబుతు న్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఆశించిన ధరకు విక్రయం చలేక తక్కువ ధరకు దళారులకు విక్రయించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి ధాన్యం వచ్చి ఇప్పటికే 15 రోజులు దాటడంతో పాటు ధాన్యంలో తేమ శాతం 13 నుంచి 15 వరకు వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు ఇబ్బందులు తీవ్రమవుతుండడంతో భరించలేక దళారులకు ధాన్యాన్ని విక్రయిస్తున్నట్లు ఇక్కడి రైతులు చెబు తున్నారు.

ఊపందుకోనున్న ధాన్యం కొనుగోళ్లు

12 మంది మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీతో ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రావడంతో జిల్లావ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో బుధవారం నుంచి ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జిల్లాలో 269 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని 12 మిల్లులకు పంపించినట్లు తెలిసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా నిన్న మొన్నటి వరకు మందకోడిగా సాగిన ధాన్యం కొనుగోళ్లు ఇకపై ఊపందుకోనున్నట్లు చెబుతున్నారు.

కొనుగోళ్లు మొదలవ్వక తక్కువ ధరకు అమ్ముకున్నాం



ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువ చ్చాను. ధాన్యం తెచ్చి 15 రోజులకు పైగా సమయం గడిచిపోయింది. మంగళవారం వరకు కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో తక్కువ ధరకు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకున్నాను. నాలుగు నెలలు తిప్పలు పడి పండించిన పంటను చివరికి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సకాలంలో కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలి.

మల్లారెడ్డి, రైతు, నర్సాపూర్

ధాన్యం తెచ్చి 20 రోజులు గడిచిపోయింది



మూడు ఎకరాల్లో వరి పంట పండించాను. పాత ఎల్లాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి 20 రోజులకు పైగా సమయం గడిచి పోయింది. ప్రస్తుతం తేమ శాతం 12 రావడంతో ఇంకా వేచి చూస్తే మరింత నష్టపోవాల్సి వస్తుందని క్వింటాల్ రూ. 230 తక్కువకు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించాను. చీడ, పీడలకు ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చుకొని పండించిన పంటను చివరికి కొనుగోలు కేంద్రాల్లో కొనడం ఆలస్యం చేయడంతో తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. ప్రభుత్వ నిర్ణయాల్లో జాప్యం వల్ల నా లాగా ఎంతో మంది రైతులకు నష్టం జరుగుతోంది.

- కొప్పుల రాజేశ్వర్, రైతులు, గోసంపల్లె

సంక్షిప్త సమాచారం

గ్రూప్- 3 పరీక్షలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిన ఆర్టీసీ

నిర్మల్ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 17, 18న జరిగే గ్రూప్- 3 పరీక్షలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, ఆదిలాబాద్, ఖానాపూర్, భైంసా నుంచి బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. బస్టాండ్‌లో హెల్ప్‌లైన్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. అభ్యర్థులు ఈ సౌకర్యం ఉపయోగించుకోవాలన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలను నిలువరించని ప్రభుత్వాలు

నిర్మల్ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలను గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు నివారించలేకపోయానని టీజీవీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఇటీవల ప్రత్యూష అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

కోతుల బెడదను నివారించండి

నిర్మల్ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌లో కోతుల బెడద ఎక్కువవుతోందని వాటి నివారణకు చర్య తీసుకోవాలని ఆప్ జిల్లా నాయకుడు సయ్యద్ హైదర్ కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు, ప్రజలు పలు సందర్భాల్లో కోతుల దాడికి గురవుతున్నారన్నారు.

గర్భస్త మరణాలు నివారించాలి

నిర్మల్ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మాతృ మరణాలు నివారించాలని జిల్లా వైద్యాధికారి రాజేందర్ కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... అత్యంత ప్రమాదం గల గర్భవతులను ముందుగా గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని సూచించారు. నిరంతరం వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలన్నారు. ఈ నెల 28 వరకు నిర్వహించే సోషల్ అవేర్నెస్, న్యూట్రలైజ్ న్యుమోనియా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. న్యుమోనియా వ్యాధి నివారణకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 0 నుండి 5 ఏళ్లలోపు పిల్లలలో న్యుమోనియా మరణాలు అరికట్టాలని వివరించారు. ఇతర ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించి సూచనలు చేశారు. డాక్టర్ సౌమ్య, సాయమ్మ, బి. రవీందర్ కమ్యూనిటీ హెల్త్, ఆరోగ్య విస్తరణ, ఆశా, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

నేడు కార్తీక దీపోత్సవం

నిర్మల్ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణం గండిరామన్న శివాలయ ప్రాంగణంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా గురువారం సాయంత్రం 11,116 దీపాలతో కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నారు. బుధవారం సాయిదీక్ష సేవా సమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన ఒక ప్రకటనలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఖానాపూర్‌లో కన్నుల పండువగా శ్రీనివాస కల్యాణం

- భారీగా తరలివచ్చిన భక్తులు
- ఎమ్మెల్యే బొజ్జు సహా పలువురు ప్రముఖుల హాజరు



స్వామివారి తలంబ్రాలను, పట్టువస్త్రాలను తీసుకువెళుతున్న దృశ్యం



కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

ఖానాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా బుధవారం ఆలయ ఆవరణలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీసంఖ్యలో తరలివచ్చారు. ఉదయం స్వామివారి తలంబ్రాలు, పట్టు వస్త్రాలను ఎదుర్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలోని కల్యాణ మండలంలో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కల్యాణ ఘట్టాన్ని యజ్ఞచార్యులు శ్రీ చక్రపాణి నరసింహామూర్తి ఆగమన సంప్రదాయాలను అనుసరించి నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తుల కు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, స్థానిక కౌన్సిలర్ కిషోర్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు తోటసత్యం, ఆలయ కమిటీ అధ్యక్షులు ఏ. రాజన్న, తిమ్మాపూర్, ఖానాపూర్ వీడీసీ అధ్యక్షులు బీసీ రాజన్న సహా పలువురు ప్రముఖులు హాజరై స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించారు. అర్చకులు వారికి స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను ఇచ్చి ఆశీర్వదించారు.



స్వామివారి హారతిని మొక్కుతున్న ఎమ్మెల్యే బొజ్జు



కల్యాణ ఘట్టాన్ని తిలకించేందుకు హాజరైన భక్తులు

ఘనంగా జ్వాలాతోరణం



గోదావరికి హారతి ఇస్తున్న పండితులు

బాసర, నవంబర్ 13 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం పురస్కరించుకొని బాసర దేవస్థానం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జ్వాలాతోరణం పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. గోదావరి తీరంలో శివాలయం వద్ద ఆలయ పండితులు మొట్ట మొదటిసారి ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రత్యేకపూజలు నిర్వహించి తోరణంకు నిప్పు అంటించి వేద పండితుల మంత్రోశ్చరణాల మధ్య పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరికి హారతిపూజను ఆలయ అర్చకులు జరిపారు. అంతకుముందు అమ్మవారి ఆలయం నుంచి గోదావరి తీరం వరకు అమ్మవారి పల్లకి సేవ శోభాయాత్ర కొనసాగింది. స్థానికులు, భక్తుల పెద్ద సంఖ్యలో ఈ పూజా కార్య క్రమాల్లో పాల్గొన్నారు.



జ్వాలతోరణం పూజ

తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

ఖానాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి భూలక్ష్మి అన్నారు. బుధవారం కడెం, ఖానాపూర్ మండలాల్లో పర్యటించిన ఆమె పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం తూకం వేసేందుకు ఉపయోగించే ఎలక్ట్రానిక్ యంత్రాలను పరిశీలించారు. కడెం మండలంలోని పాండ్వాపూర్, ఖానాపూర్ మండలంలోని ఖానాపూర్, సత్తెనపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ తూకం కాంటలను పరిశీలించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట లీగల్ మెట్రాలజీ అధికారులు శ్రీనివాస్, అయాజ్‌ఖాన్, తదితరులున్నారు.



మార్కెట్ యార్డ్‌లో ఎలక్ట్రానిక్ తూకం యంత్రాన్ని పరిశీలిస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారి

అదుపు తప్పి బోల్తా పడిన టిప్పర్

- సంఘటనా స్థలంలో డ్రైవర్ మృతి



అదుపు తప్పి బోల్తా పడిన టిప్పర్‌ను జేసీబీ సహాయంతో లేపుతున్న దృశ్యం

ముథోల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో అదుపు తప్పి టిప్పర్ బోల్తా పడడంతో బుధవారం మధ్యాహ్నం టిప్పర్ డ్రైవర్ అల్తాఫ్(37) అక్కడికక్కడే మృతి చెందారు. అదుపు తప్పి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న డ్రైనేజీ, ఫుట్ పాత్ తగిలి బోల్తా పడింది. ఆ టిప్పర్ డ్రైవర్‌పై పడింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ముథోల్ సీఐ మల్లేష్ పోలీసు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. జేసీబీ తెప్పించి టిప్పర్‌ను బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ సాధ్య పడలేదు. ఈ విషయం తెలుసుకున్న జాతీయ రహదారి నిర్మిస్తున్న అనూష కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రతినిధులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మరో జేసీబీ తెప్పించి టిప్పర్ బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ సాధ్యపడలేదు. సీఐ వెంటనే అనూష కన్స్ట్రక్షన్ కంపెనీ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డితో మాట్లాడారు. వెంటనే హైడ్రాలిక్ క్రేన్ తెప్పించాలని కోరారు. వెంటనే స్పందించిన మేనేజర్ నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలో కొనసాగుతున్న జాతీయ రహదారి పనుల వద్ద ఉన్న క్రేన్‌ను వెంటనే ఘటన స్థలానికి రప్పించారు. హైడ్రాలిక్ క్రేన్ సహాయంతో టిప్పర్‌ను పైకి లేపి మృత దేహాన్ని బయటకు తీశారు. మృత దేహాన్ని భైంసాకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు, ఇద్దరు కుమారులున్నారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

పెంబి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం పెంబి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 12 మందికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. మహిళలకు రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రూ. 500లకే గ్యాస్‌ను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి 200ల యూనిట్ల ఉచిత కరెంట్, 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశామన్నారు. పేదవాడికి మెరుగైన వైద్యం అందించేందుకు 10 లక్షల ఆరోగ్య బీమా కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం వల్ల పేదలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. త్వరలో తులం బంగారం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వప్నిల్, నాయకులు మోహన్ రెడ్డి, మహేందర్, రమేష్, భీమ్ రావు, టికాజీ, తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో మహిళ మృతి

కుభీర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన బొడ్డు యశోద(40) అనే మహిళ బుధవారం పాముకాటుతో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు యశోద ఉదయం ఇంటి పనులు ముగించుకొని తమ చేన్లో పత్తి సేకరించేందుకు వెళ్లింది. పత్తిని సేకరిస్తుండగా పాము కాటేసింది. దీంతో పక్కనే ఉన్న మహిళ కూలీలు కేకలు వేయగా కొద్ది దూరంలో ఉన్నతన భర్త బొడ్డు పోతన్న వెంటనే వచ్చి ప్రైవేటు వాహనంలో భైంసా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. భైంసాలో ఆసుపత్రికి వెల్లగా అక్కడి డాక్టర్లు మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి కొడుకు, ఇద్దరు కుమార్తెలున్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

నేరడిగొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సద్దాం అన్నారు. బుధవారం మండలంలోని తర్నం గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామస్థులను పరీక్షించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దీంతో రోగాలు దరిచేరవని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఈవో పవార్‌రవీందర్, హెల్త్‌అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, ఏఎన్ఎంలు గంగామణి, శ్యామల, ఆనంద తదితరులు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి కృషి

నేరడగొండ, నవంబరు13 (ఆంధ్రజ్యోతి) : ఆల్‌ఇండియా బంజారాసేవా సంఘం బలోపేతానికి కృషిచేయాలని మండల అధ్యక్షుడు రూపావత్ బాబులాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బంజారా జాతి సమైక్యత కోసం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పాటు పడాలన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా సమావేశం నిర్వహించా లన్నారు. త్వరలో జరుపబోయే జిల్లాకమిటీలో పాల్గొనాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ రాథోడ్‌సజన్, మండలంలో గల గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతితండా నుంచి నాయక్, కారోబారి డావ్, గేర్యాలతో పాటు గ్రామపెద్దలు, మేధావులు హాజరయ్యారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

జైనథ్, నవంబరు13 (ఆంధ్రజ్యోతి) : అప్పుల బాదతో ఒకరి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో జైనథ్ మండలంలోని దీపాయిగూడ గ్రామానికి చెందిన మావురపు జీవన్(45) బుధవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జైనథ్ మండల ఏఎస్సై ఆత్మారాం సంఘటన స్థలానికి చేరుకుని శవపంచానమ నిర్వహించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ మార్చురి గదికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై ఆత్మారాం పేర్కొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు జిల్లా విద్యార్థులు

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లాలో అక్టోబర్ 28, 29, 30వ తేదీల్లో జరిగిన ఖోఖో జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు రితీష్ నాయక్, రాథోడ్ ఆకాష్, రాథోడ్ ప్రదీప్, సంపత్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉత్తర ప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లాలో ఈనెల 25 నుంచి 29 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొననున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ పట్టణంలో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను బుధవారం ఉమ్మడి జిల్లా ఓటర్ జాబితా అబ్జర్వర్ సురేంద్ర మోహన్ పర్యవేక్షించారు. డిగ్రీ కళాశాల, సంజయ్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఓటర్ నమోదు ప్రక్రియను బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ ఫారంలను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఆయన వెంట కలెక్టర్ రాజర్షి షా, ఆర్డీవో వినోద్ కుమార్ పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : త్వరలో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని భారత జాతీయ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ముడపు నళిని రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆదిలాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. డిసెంబర్‌లో నిర్వహించనున్న ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

దుష్ప్రచారాలను నమ్మొద్దు

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్‌లోని చాంద బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ వారు చెప్పిన మాటలనే ప్రజలు, భక్తులు నమ్మాలని, బయట జరుగుతున్న దుష్ప్రచారాలను నమ్మొద్దని ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు దారట్ల జీవన్ గురుస్వామి స్పష్టం చేశారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న కమిటీ కొనసాగుతోందని, ఎవరైనా అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ బియ్యం పట్టివేత

ఇచ్చోడ, నవంబరు, 13 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా దొడ్డుబియ్యంను కొనుగోలు చేసి గోడౌన్‌లో భద్ర పరిచిన పీడీఎస్ బియ్యాన్ని కరీంనగర్ విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని సమీర్ ట్రేడర్స్‌లో పీడీఎస్ బియ్యం కొనుగోలు చేస్తున్నారన్న సమాచారం మేరకు కరీంనగర్ విజిలెన్స్ బృందం దుకాణంలో అక్రమంగా దాచుకున్న 98 క్వింటాళ్ల దాదాపు 267 సంచులలో ఉన్న బియ్యాన్ని పట్టుకున్నట్లు విజిలెన్స్ టీం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ టీమ్ ఆఫీసర్ దినేష్‌రెడ్డి, ఏయస్ఓ ప్రశాంత్‌రావ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నాయబ్ తహసీల్దార్ జాదవ్ రామారావ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

బోథ్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కంటి చూపును నిర్లక్ష్యం చేయవద్దని ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి డాక్టర్ వీణ సాగర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సోనాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిని నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమేనన్నార. కంటి రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థుల రక్త నమూనాలతో పాటు కంటి చూపు లోపం ఉన్న వారికి కంటి అద్దాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి భాస్కరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మార్కెట్ యార్డులో సర్వేపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు డీపీఆర్ఓ ఆదేశానుసారం బుధవారం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు తమ ప్రదర్శన ద్వారా ఇంటింటి కుటుంబ సర్వే ప్రభుత్వ పథకాలు, డ్రగ్స్ నిర్మూలన, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు రవి, రమేశ్, వెంకట్‌రావ్, రాజలింగు, గోవిందరావ్, శ్రీలత, నర్సమ్మ, దూర్పత పాల్గొన్నారు.

కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన వికలాంగులు

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హ్యాండ్ క్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలకు తమ సమస్యలను వివరించి పరిష్కరించేలా చూడాలని కోరారు. వికలాంగులను శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఇమ్రాన్, ఫైసల్ అహ్మద్, ఊశన్న, ఖలీల్ పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

సిరికొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని పకడ్బందీగా నిర్వహించాలని సిరికొండ నాయబ్ తహసీల్దార్ ఉపేందర్ అన్నారు. మండలంలోని వాయిపేట్ గ్రామంలో కొనసాగుతున్న సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. సర్వే చేపడుతున్న ఎన్యూమరేటర్లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సాగు పనులు కొన సాగుతున్న నేపథ్యంలో ప్రజలు అందుబాటులో ఉన్న సమయంలో ఇండ్లకు వెళ్ళి సర్వే వివరాలు సేక రించాలన్నారు. కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తుడుం దెబ్బ మహాసభను జయప్రదం చేయండి

ఇంద్రవెల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తుడుం దెబ్బ మహాసభను ఈనెల 20న ఉట్నూర్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పూర్క బాపూరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా తుడుం దెబ్బ మహాసభను తుడుం దెబ్బ జిల్లా కమిటీలు, డివిజన్ కమిటీలు, మండల కమిటీలతో పాటు తుడుం దెబ్బ అనుబంధ సంఘాలు ఆదివాసీ విద్యార్థి ఆదివాసీ మహిళా నిరుద్యోగ, ఆదివాసీ రైతు ఆదివాసీ యువజన సంఘాలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోండ్వానా రాయిసెంటర్ జిల్లా మేడి మెస్రం దుర్గూ సార్ మేడిలు మెస్రం వెంకట్‌రావు, మెస్రం చెన్నూ, కొట్నాక్ దేవుసావ్, హేరే కుమ్ర జుగదిరావు, రాయి సీడం ఆనందరావు, సీడం భీంరావు, ఆర్క ఖమ్ము, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూర్క చిత్రు, గౌరవ అధ్యక్షులు జుగ్నాక్ భారత్, జిల్లా ఉపాధ్యక్షులు గేడం భారత్, జిల్లాకార్యదర్శి సోయాం రాందాస్, కొట్నాక్ బరిక్‌రావు, మెస్రం నాగ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌గంగా తీరంలో కోటి దీపోత్సవం



వాడూర్ పెన్ గంగా తీరంలో దీపాలను వదలుతున్న భక్తులు

భీంపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): భీంపూర్ మండలం వాడూర్ పెన్ గంగా తీరంలో బుధవారం రాత్రి కార్తీక మాస కోటి దీపోత్సవం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్లి(టీ), అంతర్గం, గోముత్రి, గుబ్‌డి, సహా సరిహద్దు మహారాష్ట్ర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి గంగమ్మ చెంత పూజల్లో పాల్గొన్నారు. స్వామి శివానంద భారతి ఆధ్వర్యంలో భక్తులు పెన్ గంగాలో పుణ్య స్నానాలు ఆచరించి విశేష పూజలు చేశారు. అనంతరం డీసీసీబీ ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి దంపతులు భక్తులతో కలిసి గంగలో కోటి దీపోత్సవం చేశారు. చతుర్‌మాసం వ్రతంలో భాగంగా విశేష పూజ లు నిర్వహించారు. రాత్రి భజన కీర్తనలతో గంగ తీరం మార్మోగింది.

నేరడిగొండ : కార్తిక దీపం ద్వారా దీపారాదన చేస్తూ గౌరవిం చుకోవడం సనాతన ధర్మం నుంచి వస్తుందని ఆలయకర్త సుధాకర్ రెడ్డి అన్నారు. సనాతన హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండ లంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్తిక దీపోత్సవ కార్య క్రమంలో సుధాకర్‌రెడ్డి సతీమణితో కలిసి దీపోత్సవంలో పాల్గొన్నారు. మొదట శివలింగానికి పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన హిందు ధర్మంలో పంచ భూతాలతో మమేకమై ఉంద న్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

తలమడుగు : మండలంలోని చర్లపల్లి గ్రామంలో గల ఏక బిల్వ శివాలయంలో ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కార్తీక మాస ద్వాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. శివ పార్వతుల కళ్యాణం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, పుష్పాభిషేకం, తులసి, ఉసిరి, చెట్లుల వివాహం నిర్వహించడం జరిగిం దని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకుంఠదామంలో గల ఏక బిల్వ శివాలయంలో ప్రతి కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు, మహా శివునికి నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

విద్యార్థి మృతి ఘటనలో ట్రిపుల్ ఐటీ అధికారులపై కేసు

బాసర, నవంబర్, 13: (ఆంధ్రజ్యోతి) : బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ -1 చదువుతున్న విద్యార్థిని స్వాతిప్రియ ఆత్మహత్య ఘటనలో యూనివర్సిటీ అధికారులపై పోలీసు కేసు నమోదైంది. ఆర్జీయూకేటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్, డీన్‌లు పావని, నాగరాజ్, కేర్ టేకర్ స్రవంతిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అదేవిధంగా స్వాతిప్రియ వేధింపులకు కారణమైన ఇద్దరు విద్యార్థులపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు ప్రేరేపిత సెక్షన్‌లు పొందుపరిచారు. మొదటి నుంచి సదరు ఇద్దరు విద్యార్థుల వేధింపులే స్వాతిప్రియ ఆత్మహత్యకు కారణమనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. స్వాతిప్రియ సూసైడ్ లెటర్‌లో మాత్రం ఎవరి పేర్లు లేకపోవడంతో వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్య చేసుకుందని అధికారులు నేటికీ చెబుతూ వస్తున్నారు. కాని అధికారులపై కేసు నమోదుతో స్వాతిప్రియ ఆత్మహత్య ఘటనలో కొత్త ట్విస్ట్ ఏర్పడింది. వేధించిన విదా ర్థులపై ఫిర్యాదు చేయగానే అధికారులు స్పందించకపోవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ అవినాష్ కుమార్ బాసర ట్రిపుల్ ఐటీని సందర్శించారు. కేసు దర్యాప్తు తీరును సమీక్షించారు. ట్రిపుల్ ఐటీ అధికారులపై కేసు నమోదు చేసిన విషయం వాస్తవమేనని బాసర ఎస్సై గణేష్ తెలిపారు.



ట్రిపుల్ ఐటీలో పర్యటించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

ఏసీబీ వలలో మున్సిపల్ శాఖ జూనియర్ అసిస్టెంట్

నిర్మల్ కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న షాకీర్ బుధవారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు రూ. 15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్న భరత్ అనే ఉద్యోగి నుండి సర్వీస్ బుక్‌లో వివరాలు నమోదుకు జూనియర్ అసిస్టెంట్ షాకీర్ రూ. 15 వేలు డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని భరత్ అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన అధికారులు బాధితుడి నుండి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. అనిషా అధికారుల విచారణ కొనసాగుతోంది.



పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్ షాకీర్

బస్సు కోసం రోడ్డెక్కిన గ్రామస్థులు

దస్తురాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు ప్రతి రోజు రాకపోకలు సాగించాలని గ్రామస్తులందరూ రోడ్డెక్కి రహదారిపై నిరసన చేశారు. మంగళవారం మండలంలో గల గొడిసిర్యాల్ గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడం లేదని కల మడుగు - కడెం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉట్నూర్, జగిత్యాల డిపోల నుండి కడెం మండల కేంద్రం మీదుగా బస్సులు ప్రయాణిస్తున్నాయని, వాటిని గొడిసిర్యాల్ నుండి కడెం వైపు వెళ్లేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే సుమారు మూడు కిలో మీటర్ల పాటు కాలి నడకన వెళ్లి బస్సులో ప్రయాణించవలసి వస్తుందన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఖానాపూర్ సీఐ సైదారావు, స్థానిక ఎస్సై శంకర్ సంఘటన స్థలానికి చేరుకొని ఉట్నూర్, జగిత్యాల బస్సు డిపోల మేనేజర్‌లతో మాట్లాడడంతో బస్సు ఈ మార్గం వైపు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ సిబ్బంది హామీ ఇవ్వడంతో గ్రామస్తులు రాస్తారోకోను విరమించారు.



ఆర్టీసీ బస్సు రావడం లేదని రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

ఆధిపత్య పోరు!

(ఐదో పేజీ తరువాయి)

కమిటీలలో రాజకీయాలకు అతీతంగా అందరికి అవకాశం కల్పించాలంటూ ప్రతిపక్షాలు పట్టుబడుతున్నా యి. నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు అనుకూలంగా మారి పనిచేస్తు న్న అధికారుల జాబితాను సిద్ధం చేస్తూ అధిష్టానం పెద్దల తో ఒత్తిళ్లు చేయించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేనిచోట ఓడిన అభ్యర్థులకే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంతో ఎమ్మెల్యేలకు కొంత ఇబ్బందికరంగా మారుతోంది. ప్రభుత్వ పథకాల మంజూరు, ఉద్యోగుల పోస్టింగులు, బదిలీలు ఇతరాత్ర పనుల కోసం కాంగ్రెస్‌పార్టీ ఇన్ చార్జిలు సిఫార్సులు చేయడంతో ఎమ్మెల్యేల మాట చెల్లు బాటు కావడం లేదంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఎమ్మె ల్యేలు మనం అధికారంలో లేమంటూ అను చరులకు సర్దిచెబుతు సరిపె ట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో మంత్రులు, ఇతర ముఖ్యనేతల పర్యట నలలోనూ స్థానిక ఎమ్మెల్యేలకు ప్రాధాన్యంను ఇవ్వడంపై పార్టీ శ్రేణులు ఓ రకమైన ఇబ్బం దికి గురవుతున్నట్లు కని పిస్తోంది. మొత్తానికి కాంగ్రెసేతర ఎమ్మెల్యేలు ఉన్న జిల్లాలో అధికార, ప్రతిపక్షాల మధ్య పొలిటికల్ వార్‌కు ప్రధాన కారణమవుతోంది.

విఠలేశ్వరుని సన్నిధిలో నాయకులు

ఉట్నూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) :మహారాష్ట్రలోని పండరీపూర్‌లో ప్రసిద్ధిగాంచిన విఠ లేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న సప్తాహ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా భక్తులు తరిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆసిఫాబాద్ నుంచి పాదయాత్రగా వెళ్ళిన భక్తులతో కలిసి ఆదిలాబాద్ మాజీ జడ్పీ ఛైర్మన్ రాథోడ్ జనార్ధన్ దంపతులు విఠలేశ్వరునికి పూజలు చేసుకుని తోడుగా వచ్చిన భక్తులతో కలిసి సప్తాహ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి మహరాజ్, తులసి మహరాజ్ కీర్తనలను ఆలకించారు. అనంతరం మాజీ జడ్పీ ఛైర్మన్ దంపతులను చైతన్య సంప్రదాయ కమిటీ తరపున పూల మాలలు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీఛైర్మన్ రాథోడ్ జనార్ధన్ మాట్లాడుతూ...యువత చెడు వ్యసనాల భారిన పడకుండా ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలన్నారు.

ప్రాథమికస్థాయిలో చదవటం అలవర్చాలి : ఎంఈవో

బోథ్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) :ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు చదవడం అలవాటు చేయడం ద్వారా స్వతంత్ర పాఠకులుగా తీర్చిదిద్దవచ్చని మండల విద్యాధికారి కె.పోశెట్టి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో రూమ్ 2 రీడ్ ఇండియా వారు ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలంలో రూమ్ టు రీడ్ ఇండియా వారి సహకారంతో సిరి కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎన్‌కు అనుబంధంగా విద్యాశాఖ సమన్వయంతో మోడల్ లైబ్రరీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ లైబ్రరీలో వివిధ రకాల కథల పుస్తకాలతో పాటు విద్యార్థులలో విద్యా సామర్థ్యాలను పెంపొందించవచ్చునన్నారు. విద్యార్థులలో కనీస సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీకొండ సత్యనారాయణ, ఉపాధ్యాయులు రజిత అనసూయ, బైరి సతీష్‌కుమార్, సవిత, నవ్యశ్రీ, రూమ్ టు రీడ్ మండలి కో ఆర్డినేటర్ అదిల్ తదితరులు పాల్గొన్నారు.

దురలవాట్లకు దూరంగా ఉండండి : డీఎస్పీ నాగేందర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేందర్

ఉట్నూర్, నవంబరు13 (ఆంధ్రజ్యోతి) ఏజెన్సీ ప్రాంతాల యువత ఉద్యోగాలు, ఉన్నత చదువుల వేటలో దురలవాట్లకు దూరంగా ఉండాలని సబ్‌డివిజనల్ పోలీసు ఆఫీసర్ సీహెచ్ నాగేందర్ అన్నారు. సామాజిక రుగ్మతల నివారణకై పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు కళాకారులతో మంగళవారం రాత్రి ఉట్నూర్ మండలంలోని టక్కుగూడ గిరిజన గ్రామం లో దూందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక రుగ్మతల వలన కలిగే నష్టాలను కండ్లకు కట్టినట్లు పాటలు, నాటికల రూపంలో వివరించారు.ఈ సందర్భంగా ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గౌస్‌ఆలంఆధ్వర్యంలో పోలీసు బృందం కళాకారులను రూపొం దించి ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకు అవ గాహన కల్పిం చడానికి దూమ్ దామ్ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగు తుందన్నారు. ఏజెన్సీ గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి జోలికి వెళ్తే ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకున్నట్టే అన్నారు. ఐక్యత, సోదర భావంతో మెలిగినప్పుడే గ్రామం, పట్టణం, సమాజం అభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. సామాజిక రుగ్మతల నివారణకై ముఖ్యంగా యువత నడుం బిగించాలని సూచించారు. చదువు పై ఆసక్తి చూపాలన్నారు. శాంతి భద్రత పరిరక్షణ కోసం సామాజిక బాధ్యతగా పోలీసు శాఖ నికచ్చిగా పని చేస్తుందన్న విషయాన్ని మర్చిపోవద్దని ఆయనఅన్నారు.

నేటితో ముగియనున్న జోనల్ క్రీడలు



మైదానంలో ఆటలు ఆడుతున్న దృశ్యం

ముథోల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం మూడో రోజు 10వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ తదితర పోటీలు నిర్వహించారు. అండర్-14లో కబడ్డీ విన్నర్ ఆర్మూర్, రన్నర్ ఇచ్చోడ, అండర్-19లో ఖోఖో విన్నర్ ముథల్, రన్నర్ ఎల్లారెడ్డి, అండర్-17లో కబడ్డీ విన్న ఎల్లారెడ్డి, రన్నర్ ముథోల్ టీమ్‌లు నిలిచాయి. గురువారం ఈ క్రింది పోటీలు ముగియనుండటంతో ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, భైంసా ఏఎస్పీ, ఆర్‌డీవోలు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

'ధాన్యం కొనుగోలు ప్రారంభమైతేనే సర్వే చేయాలి'

ముథోల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ముథోల్ మండలంలోని వడ్తాల్ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను గ్రామస్థులు బుధవారం నిలిపి వేయించారు. మా గ్రామంలో వరి కొనుగోలు కేంద్రా న్ని ప్రారంభించిన తర్వాతనే సమగ్ర కుటుంబ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. దీంతో కొంతసేపు సర్వే నిలిచిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మండల ఆర్ఐ నారాయణరావు పటేల్ వెంటనే గ్రామానికి చేరుకున్నారు. రైతులు, గ్రామస్తులతో మాట్లాడి సర్వేకు సహకరించాలని కోరారు. గ్రామస్తులను సముదాయించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ధాన్యం కొనుగోలుకు తగు చర్యలు చేపట్టడంతో యథావిధిగా గ్రామంలో సర్వే కొనసాగింది.

తులసిమాతకు పూజలు

ముథోల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ద్వాదశ కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తులసి మాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు విభాగ్ శిక్షణిక్ ప్రముఖ్ వేణుమాధవ్, ప్రధానాచార్యులు సారథి రాజు, అకాడమిక్ ఇన్‌చార్జ్ దేవేందర్ చారి, ఆచార్యులు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా చేపట్టాలి

ముథోల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఇంటింటా సర్వేను పాదర్శకంగా చేపట్టాలని మండల నోడల్ ఆఫీసర్ (సెస్ సర్వే) శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు తరోడా గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి పరిశీలన


● ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని గుంజాల గ్రామ ముఖ చిత్రం

మంచం పట్టిన మారుమూల పల్లెలు

● ఆదిలాబాద్ జిల్లాలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రబలుతున్న జ్వరాలు ● భీంపూర్ మండలం గుంజాల గ్రామంలో విషజ్వరాల బారిన స్థానికులు ● ఇటీవల ముగ్గురు ఆదివాసీల మృతి ● కాళ్లు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులు

భీంపూర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో విష జ్వరాలు ప్రబలి ఆదివాసీలు మృత్యువాత పడుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. భీంపూర్ మండలంలో విష జ్వరాలు ప్రభలి గత మే నెల నుంచి ఇప్పటి వరకు ముగ్గురు మంది ఆదివాసీలు జ్వరంతో మృతి చెందిన సంఘటనలు సైతం ఉన్నాయి. అయినప్పటికీ వైద్య సిబ్బంది మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గుంజల గ్రామంలో విష జ్వరాలతో గ్రామంలోని ఆదివాసీలు మంచాలకే పరిమితం అవుతున్నారు. గత మే మాసం నుంచి ఈ గ్రామంలో తరచుగా జ్వర పీడితులు పెరుగూతనే ఉన్నారు. 10 రోజుల క్రితం గ్రామానికి చెందిన ఒక ఆదివాసీ మహిళా ఆత్రం జానా బాయి విష జ్వరంతోనే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం కూడా ఇంటికి ఒక్కరూ వంతున జ్వరాల బారిన పడి మంచం పట్టారు. వైద్య సిబ్బంది మాత్రం గ్రామం వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో రోజురోజుకు గ్రామంలో జ్వర పీడితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. అయితే, ఎప్పటికప్పుడు గ్రామాన్ని సందర్శించి వైద్య సేవలు అందించాల్సిన వైద్య సిబ్బంది మాత్రం తమ గ్రామానికి రావడం లేదని గ్రామస్తులు తెలిపారు. వైద్య సిబ్బంది ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గుంజల గ్రామంలో జ్వర పీడితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు జోక్యం చేసుకుని గ్రామాన్ని సందర్శించి వైద్య విబిరం ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న ఆదివాసీలకు మెరుగైన వైద్యం అందించాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

● తాంసి మండలంలో జ్వరాలు

తాంసి రూరల్(ఆంధ్రజ్యోతి): మండలంలో వ్యాధుల తీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. వాతావరణ పరిస్థితుల ప్రభావమో.. లేక తాగు నీటి కలుషితమో తెలియదు గాని మండలంలోని చాలా గ్రామాల్లో రోగులు మంచం పట్టారు. దినం పూట ఎండ, చీకటి పడిందంటే చలి ఉండటం వల్ల జనం వ్యాధుల బారిన పడుతున్నారేమోనని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాలలో దోమల మందు స్ప్రే చేయకపోవడం, చెత్తాచెదారం పేరుకుపోయి ఉండటంతో కూడా దోమల తీవ్ర ఎక్కువై రోగాలు వ్యాపిస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా కీళ్లు, కాళ్ల నొప్పులతో పాటు వాంతులు, విరోచనాలు చేసుకుంటున్నారు. ఇటీవల గిరిగావ్ గ్రామంలో ఒకరు డెంగీతో మంచం పట్టారు. చాలా మంది గొంతు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. నొప్పి అధికం కావడంతో స్థానికంగా ఉండే ఆర్ఎంపీల వద్ద సామాన్య జనం చికిత్సలు చేయించుకుంటున్నారు. మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ వంటి పూట మాత్రమే పని చేస్తుండటంతో రోగులు పూర్తిస్థాయిలో వైద్యాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. వెంటనే ఆయా గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని మండల వాసులు కోరుతున్నారు.

● ఆర్ఎంపీలకు పెరిగిన గిరాకీ

గత కొద్ది రోజుల నుంచి గ్రామాల్లో వ్యాధుల తీవ్రత ఎక్కువ కావడంతో స్థానిక ఆర్ఎంపీ వైద్యులకు గిరాకీ పెరిగింది. తాంసి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కప్పర్ల, గిరిగావ్, బండల నాగపూర్, పొన్నారి గ్రామాలలో ఉప కేంద్రాలు ఉన్నప్పటికీ.. వైద్య సేవలు సకాలంలో అందకపోవడంతో చాలా మంది రోగులు ఆర్ఎంపీల ద్వారా వైద్యాన్ని చేయించుకుంటున్నారు. అంతేకాకుండా కొంత మంది స్థానికంగా వైద్యం చేయించుకుంటుండగా.. మరికొందరు జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.

● విషజ్వరంతో బాధపడుతున్న పదో తరగతి విద్యార్థి టేకం అమూర్(ఫైల్)



● గుంజాల గ్రామంలో జ్వరం బారిన పడిన టేకం అనిల్(ఫైల్)



వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాం

: డాక్టర్ తూము నిఖిల్, వైద్యాధికారి, భీంపూర్



భీంపూర్ మండలంలోని గుంజాల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులందరికీ వైద్య సేవలు అందిస్తాం. గ్రామాన్ని గత వారం రోజుల క్రితం సందర్శించి గర్భిణీ స్త్రీకి వైద్య పరీక్షలు నిర్వహిడంచ జరిగింది. గ్రామాల్లో ఎలాంటి విష జ్వరాలు ప్రభలిన వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలి.

అమ్మో పులి!!


నిర్మల్-ఆదిలాబాద్ రహదారిపై మహబూబా ఘాట్ వద్ద రోడ్డు దాటుతున్న పెద్దపులి (ఫైల్)

పెద్దపులి కలకలం!

● బోథ్, నేరడిగొండ అడవుల్లో సంచరిస్తున పులి

బోథ్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గత కొంత కాలంగా బోథ్, నేరడిగొండ అడవుల్లో అలజడి సష్టించిన మగపులి రెండు, మూడు రోజుల క్రితం నిర్మల్ జిల్లాలో రోడ్డు దాటుతూ ప్రయాణికులకు కనిపించింది. పులి సంచరిస్తుందన్న విషయాన్ని స్థానిక అటవీ శాఖ అధికారులకు కొంతమంది సమాచారం ఇవ్వడంతో పులికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆ రూట్‌లో వాహనాలను నిలిపివేశారు. దీంతో పులి నిర్మల్ జిల్లా అడవుల్లోకి వెళ్లింది. మంగళవారం పులి నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని అడవుల్లో సంచరించి ఓ ఎద్దుపై దాడి చేసినట్లు అటవీ శాఖ అధికారులు ధృవీకరించారు. కవ్వాల్ అభయారణ్యాన్ని అనుకొని ఉన్న అడవుల్లో ఇక పులి వెళ్లడంతో కొంత కాలం అదే అడవుల్లో నివసించే ఆస్కారం ఉందని అటవీ శాఖ అధికారులు బావిస్తున్నారు.

భయం భయంగా జనం

నిర్మల్ జిల్లాలో పులి సంచరిస్తున్న విషయం ప్రచార మాధ్యమాల్లో చూసిన జనం మారుమూల గ్రామాల ప్రజలు భయంభయంగా గడుపుతున్నారు. పులి ఎక్కడి నుంచి వస్తుందోనని పొలం పనులకు వెళ్లే రైతులు, కూలీలు జంకుతున్నారు. అయితే అటవీ శాఖ అధికారులు మాత్రం ఒంటరిగా వెళ్లవద్దని సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి చేరుకోవాలని సూచిస్తున్నారు. పులిని రక్షించడంతో పాటు పులి బారీన పడకుండా ఉండేందుకు ప్రజలను అటవీ శాఖ అధికారులు చైతన్యం చేస్తున్నారు.

వచ్చింది మగ పులి!!

బోథ్, నేరడిగొండ, నిర్మల్ జిల్లాలలో తిరుగుతోంది. మగ పులి అని అటవీ శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే వచ్చిన మగ పులి, ఆడ పులి వేటలో ఉందని.. ఆడ పులి ఉంటే ఇక్కడే ఉండే అస్కారం ఉందని అటవీ శాఖ అధికారులు అంటున్నారు. ప్రతి ఏడాది వచ్చే పులి కవ్వాల్ అభయారణ్యానికి వెళ్లి తిరిగి మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ పులు అభయారణ్యంలోకి ప్రవేశించేది. అయితే ఈసారి పులి దారి తప్పి నిర్మల్ జిల్లా వరకు వెళ్లిందని అటవీ శాఖ అధికారులు అంటున్నారు. అయితే ఈ ప్రాంతంలో పులికి అవసరమైనంత సాధు జంతువుల సంఖ్య ఉండటంతో కొంత కాలం పులి ఇక్కడే ఉండి తిరిగి వెళ్లిపోతుందని అటవీ శాఖ అధికారులు అంటున్నారు.

● పులి ఇక్కడ ఆగదు : ప్రణయ్, బోథ్ రేంజ్ అధికారి

దట్టమైన అడవి ఉన్న బోథ్, నేరడిగొండ, సారంగాపూర్ అడవుల్లో పులి ఉండదని అందుకు అవసరమైన ఆహారం దొరికన రాళ్లదారిలో ఉండదని తిరిగి వెళ్లిపోతుందని బోథ్ రేంజ్ అధికారి ప్రణయ్ పేర్కొన్నారు. ఏది ఏమైనా పులి సంచారం అలజడి సృష్టించింది.

ఆంధ్రజ్యోతి ఫోకస్

ఎన్నాళ్లీ పనులు?

● పని సాగదు.. దుమ్ము ఆగదు ● అవస్థలు పడతున్న ప్రయాణికులు ● నిత్యం ప్రమాదాలతో సతమతం అవుతున్న ప్రజలు ● ఇచ్చోడలో కొనసాగుతూనే ఉన్న రోడ్డు విస్తరణ పనులు


● రోడ్డు పనులను మధ్యలోనే నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు

ఇచ్చోడ, నవంబరు, 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు ప్రజల పాలిట శాపంగా మారాయి. చాలా మాసాలుగా సాగుతున్న పనులు సగం కూడా పూర్తికాకపోవడంతో పనుల వల్ల ఎర్పడుతున్న దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం చోటుచేసుకుంటున్న ప్రమాదాలతో వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే వాహనదారులు నరకయాతన పడాల్సి వస్తోంది. రాన్నున్నది వేసవి కాలం కావడంతో ఇంకెంత దుమ్ము వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కొరుతున్నారు. రూ. 13కోట్లతో నిర్మిస్తున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడకన సాగుతున్నారు. పనులు ప్రారంభమై 5 మాసాలు దాటుతున్న అభివృద్ధి పనులు ఆమడదూరంలోనే కనిపిస్తోంది. ఈ విషయమై ఆర్అండ్‌బీ ఏఈ అరవింద్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. ఇచ్చోడ మండలంకేంద్రంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి చౌరస్తాలల్లో వెలిసిన జెండాల కారణంగా పనులు ఆలస్యమయ్యాయని సమాధానమిచ్చారు. ఇచ్చోడ ప్రధాన రహదారి పనులు ఆర్డీవో, కలెక్టర్ దృష్టిలో ఉంచడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని సంబంధిత శాఖ అధికారులు వెల్లడించారు. ఇచ్చోడ చౌరస్తాల్లో ఏర్పాటుచేసిన విగ్రహాలు తొలిగిపోయినప్పటికీ.. పనులు కొనసాగడం లేదు. సంబంధిత గుత్తేదారుపై తగు చర్యలు తీసుకుని ఇచ్చోడలోని అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. దుమ్ము దూళి బారీ నుంచి ప్రజలను సురక్షితంగా ఉండేలా కంట్రాక్టర్ చొరవ తీసుకుని పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


● వాహన రాకపోలతో రోడ్డుపై లేస్తున్న దుమ్ము

● కంకర వేసిన దారులో అవస్థలు పడుతున్న వాహనదారులు



జర దేఖో!!



● ఆదిలాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ఏర్పాటు చేసిన పొంటేన్‌లోకి చొరబడిన పశువులు

మూన్నాళ్ల ముచ్చటగానే..!

● పట్టణంలో అలంకారప్రాయంగా మారిన జంక్షన్లు

● పని చేయని పొంటేన్.. పశువుల సంచారం

ఆదిలాబాద్ అర్బన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణ సుందరీకరణ పేరిట రూ.లక్షలు వెచ్చించిన మున్సిపల్ అధికారులు.. నిర్వహణలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సుందరీకరణ పేరిట గతేడు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పొంటేన్ ఏర్పాటు చేసినా.. అది మూన్నాళ్ల ముచ్చటగానే మారింది. ప్రధాన కూడళ్ల ఆధునికీకరణ పనులు పూర్తయినా.. పశువుల సంచారంతో అధ్వానంగా మారి కనిపిస్తున్నాయి. ఇన్నాళ్లు రోడ్ల పైనే సంచరించిన పశువులు ఇప్పుడు ఏకంగా రాత్రి వేళల్లో గుంపులుగా ఎన్టీఆర్‌చౌక్, బాబుజగ్జీవన్‌రావు చౌక్‌ల మధ్యలోకి (పొంటెన్) చొరబడి సంచరించడంతో పచ్చదనం, పూలమొక్కలు పూర్తిగా ధ్వంసమైపోతున్నాయి. చౌక్‌ల మధ్యన ఉన్న పచ్చిగడ్డిని, మొక్కలను పశువులు తినడంతో చౌక్‌లు పచ్చదనం లేక కళావిహీనంగా మారి కనిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంపై పట్టణవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పట్టణవాసులు సాయంత్రం 6నుంచి అర్ధరాత్రి వరకు చౌక్‌ల (జంక్షన్)వద్ద నిలబడి సెల్ఫీలు, ఫొటోలు తీసుకునేవారు. చౌక్‌ల వద్ద ఏర్పాటు చేసిన జంక్షన్లకు లక్షల నిధులను ఖర్చు చేసి వివిధ డిజైన్లతో ఆధునిక హంగులతో తీర్చిదిద్దారు. తెలంగాణ చౌక్‌లో ఏర్పాటు చేసిన పొంటేన్ పని చేయడం లేదు. రెండేళ్లకే ఆనవాళ్లను కోల్పోవడం గమనార్హం. ఈ విషయమై సంబంధిత అధికారుల తీరు మారాలంటూ పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.



ఆధిపత్య పోరు



- జిల్లాలో ఎమ్మెల్యేలు వర్సెస్ కాంగ్రెస్ ఇన్‌చార్జిలు
- ఆదిలాబాద్, బోథ్ సెగ్మెంట్లలో నేతల మధ్య ఆధిపత్య పోరు
- నిధుల మంజూరు, పోస్టింగుల్లో పోటాపోటీ
- ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇవ్వడంపై ఫిర్యాదులు
- అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ముదురుతున్న వివాదం
- అయోమయంలో అధికార యంత్రాంగం
- జిల్లాలో రోజురోజుకూ రసవత్తరంగా మారుతున్న రాజకీయాలు

ఆదిలాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికలు ముగిసిపోయినా.. నియోజకవర్గాల్లో ఇంకా రాజకీయ వేడి చల్లారినట్టుకనిపించడం లేదు. ఎక్కడా లేని విధంగా జిల్లాలో భిన్నమైన రాజకీయ పరిస్థితులు తలపిస్తున్నాయి. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలలో ఎమ్మెల్యే వర్సెస్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిల మధ్య వివాదాలు మరింతగా ముదురుతున్నాయి. ఇన్నాళ్లు అంతర్గతంగానే కనిపించిన విభేదాలు ప్రస్తుతం రచ్చకెక్కడంతో జిల్లా రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇటీవల బోథ్ నియోజకవర్గంలో ఫ్లెక్సీ వివాదం అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య చిచ్చు రేపింది. ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకుంటూ ర్యాలీలు, నిరసనలు చేస్తూ దిష్టిబొమ్మల దహనానికి దిగడం చర్చనీయాంశంగా మారింది. ఆదిలాబాద్‌లో బీజేపీ, బోథ్‌లో బీఆర్ఎస్ గెలవడం అధికార కాంగ్రెస్ పార్టీకి కొంత ఇబ్బందికరంగానే మారిందంటున్నారు. దీంతో చాలా సందర్భాలలో ప్రోటోకాల్ వివాదానికి కారణమవుతోంది. ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీ అధికారంలో లేకపోవడం... ఓడిపోయిన అభ్యర్థులు అధికార పార్టీకి చెందినవారు కావడంతో అధికార, ప్రతిక్ష నేతల మధ్య ఆధిపత్య పోరుకు అసలు కారణమవుతోంది. గెలిచినా.. ఓడినా.. ఎన్నికల తర్వాత ప్రజల పక్షాన నిలిచి నియో జకవర్గ అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేయాల్సిన నేతలు సొంత ఎజెండాలతో నియోజక వర్గాలలో చక్రం తిప్పుతూ మరింత పట్టు సాధించే ప్రయత్నం చేయడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పోటాపోటీగా కార్యక్రమాలను చేపడుతూ బహిరంగ విమర్శలకు దిగడం జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

పై చేయికి పట్టు..

అధికారిక కార్యక్రమాలతో పాటు ఉద్యోగుల బదిలీలు పోస్టింగులలోనూ ఎమ్మెల్యేలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిలు చక్రం తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. నియోజకవర్గంలో అధికారిక కార్యక్రమాలలోనూ పైచేయి సాధించేందుకు పట్టుబడుతున్నారు. ఇటీవల ఆదిలాబాద్ నియోజకవర్గంలో మంజూరైన నిధుల విషయంలోనూ పెద్ద రాజకీయ దుమారమే రేపింది. ఓ నేత అధికార పలుకుబడితో తన పంట చేనుకు వెళ్లేందుకు రోడ్డుపై వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించడం వివాదానికి దారి తీసింది. అలాగే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులపై ఎవరికి వారే పోటాపోటీగా ప్రచారం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ కమిషనర్ బదిలీ కొత్త కమిషనర్ పోస్టింగ్ విషయంలోనూ అధికార ప్రతిపక్షాల మధ్య ఆధిపత్య పోరుకు కారణమైంది. ఎమ్మెల్యేలను కాదని ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిలకు సైతం నిధులు మంజూరు చేయడం చర్చకు దారి తీసింది. అధికారంలో మేమున్నాం ఎమ్మెల్యేతో మాకేంటి అన్నట్లుగా కాంగ్రెస్ వ్యవహరిస్తుండగా.. ప్రజలు గెలిపిస్తేనే ఎమ్మెల్యేగా గెలిచాం, మా అనుమతి లేనిదే నియోజకవర్గంలో ఎలాంటి పనులను చేపట్టరాదంటూ ఎమ్మెల్యేలు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు అయోమయానికి గురవుతున్నారు. ఎవరికి జై కొడితే ఏం జరుగుతుందోనని అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. మొత్తానికి నియోజక వర్గాలలో అధికార ప్రతిపక్ష నేతల తీరుతో అధికారులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

భగ్గుమంటున్న కాంగ్రెస్ క్యాడర్..

ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ఎన్నో అష్ట కష్టాలు పడ్డా చివరకు గెలిచిన ఎమ్మెల్యేకు ప్రభుత్వ పెద్దలు ప్రాధాన్యతను ఇవ్వడంపై కాంగ్రెస్ క్యాడర్ భగ్గుమంటుంది. పార్టీ, ప్రభుత్వ పెద్దలు ఆదేశించడంతో పై పైకి బాగానే కనిపిస్తున్నా.. లోలోన మాత్రం రగిలి పోతున్నట్లు తెలుస్తోంది. పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ సొంత పార్టీలోనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల చేపట్టిన ఇందిరమ్మ కమిటీల్లో బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నేతలకు అవకాశం కల్పించడంపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో ఎవరికి వారే ఇందిరమ్మ కమిటీల జాబితాలను అధికారులకు అందజేయడం గందరగోళ పరిస్థితులకు దారి తీస్తోంది. కొందరు కాంగ్రెస్ పార్టీ నేతలు టీపీసీసీతో పాటు ప్రభుత్వంలోని కీలక నేతలకు ఈ విషయమై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ

మిగతా 6వ పేజీలో...

నగదు స్వాధీనంపై కమిటీ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్రలో త్వరలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నగదు స్వాధీనంపై ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా బుధవారం తెలిపారు. కమిటీలో జిల్లా పరిషత్, ముఖ్య కార్యనిర్వహణాధికారిగా జితేందర్, జిల్లా సహకార అధికారి కమిటీ సభ్యులు బి.మోహన్, జిల్లా ట్రెజరీ అధికారిగా హారికను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి అనుమతులు, ఆధారాలు లేకుండా నగదును తరలించే క్రమంలో అధికారులు స్వాధీనం చేసుకుంటే కమిటీ సభ్యులు మోహన్‌ను సంప్రదించాలన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువగా నగదును తరలిస్తే సరైన ఆధారాలు, నగదు స్వాధీనం పంచనామా పత్రాన్ని చూపించాల్సి ఉంటుందని తెలిపారు. నగదు ఎస్‌బీఐలో జమ చేసి దాని డిపాజిట్ రసీదు, పంచనామాను జిల్లా ఫిర్యాదుల కమిటీ కన్వీనర్ 8328683964 మోహన్‌ను సంప్రదించాలని సూచించారు.

కేంద్ర మంత్రితో ఎమ్మెల్యే ప్రచారం


కేంద్రహోమ్ శాఖ సహాయ మంత్రితో ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్రలోని నాగ్‌పూర్ పట్టణంలోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సంస్థ కేంద్ర కార్యాలయాన్ని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బుధవారం నాగ్‌పూర్‌కు వచ్చిన బండి సంజయ్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. నిర్వాహకులతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : ఎంవీఐ

మావల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎంవీఐ అల్లె శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర, బాలికల హాస్టల్‌లో రోడ్డు భద్రత, నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మోటార్ వాహనాల చట్టం ఇతర పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అ రికట్టవచ్చని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ మీరి ప్రవర్తిస్తే కలిగే అనార్థలను విద్యార్థులకు వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, డ్రంకన్ డ్రైవ్ చేయవద్దన్నారు. మైనర్లు వాహనాలను నడుపరాదని వాహనాలు నడిపేటప్పుడు ఏదైనా ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులతో పాటు నడిపిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఏఎంవీఐలు అశ్వత్‌కుమార్, రవీందర్, ప్రదీప్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలపై తక్షణమే స్పందించాలి

- జిల్లా ఎస్పీ గౌస్ ఆలం
- పోలీస్‌స్టేషన్ తనిఖీ


ఎస్పీ గౌస్ ఆలంకి మొక్కను అందజేస్తున్న ఎస్సై దుబ్బాక సునీల్

ఇంద్రవెల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ముందుగా ఎస్సై దుబ్బాక సునీల్ ఆధ్వర్యంలో మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరు, వారి సమస్యలపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహనకలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతి భద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసాలపై, మాదకద్రవ్యాల పట్ల జరుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజాఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తిచేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్‌గౌడ్, సీఐ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు రాక పారిశుధ్య కార్మికుల ఇబ్బందులు

భోథ్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్మికులకు రెండునెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేతనాలు సకాలంలో రాకపోవడంతో కుటుంబాలను పోషించడం కష్టతరంగా మారిందని పారిశుధ్య కార్మికులు వాపోతున్నారు. ఈ విషయమై ఎంపీఈవో జీవన్‌రెడ్డిని వివరణ కోరగా మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీలలో రెండునెలల వేతనాల కోసం బిల్లులు పంపించడం జరిగిందని, రాగానే కార్మికులకు చెల్లిస్తామన్నారు.

లైబ్రరీ ప్రారంభించిన డీఈవో


విద్యార్థులతో చదివిస్తున్న డీఈవో

తాంసి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : తాంసి మండలంలోని కప్పర్ల ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీని డీఈవో ప్రణీత బుధవారం ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం తాంసి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆమె మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి తన తండ్రి చిలుకూరి ఆశారెడ్డి జ్ఞాపకర్థాం 10 వేల రూపాయలను విరాళంగా అందించిన గ్రామస్తుడు చిలుకూరి వెంకట్‌రెడ్డితో పాటు పాఠశాలను రంగురంగుల బొమ్మలతో తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు కవితను అభినందించారు. అక్కడి నుంచి జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా పలు సూచనలు చేశారు. అదే విధంగా జిల్లాలో రేపటి నుంచి ప్రారంభం కానున్న ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శంషీర్ తదితరులు ఉన్నారు. రూమ్ టు రీడ్ కో ఆర్డినేటర్‌లు మహేందర్, చంద్రశేఖర్‌లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయండి

- ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఎమ్మెల్యేను సన్మానించిన జైనూర్ పాలకమండలి చైర్మన్, సభ్యులు


ఎమ్మెల్యేని సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్


ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

ఉట్నూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ఎన్నికైన జైనూర్ మార్కెట్ కమిటీ సభ్యులు రైతుల సంక్షే మానికి నిరంతరం కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్, వైస్ చైర్మన్ బానో త్ జైవంత్‌రావ్, సభ్యురాలు, తొడసం రాధాబాయి, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జుపటేల్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్, సభ్యులు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు.

పాలకమండలి నియామకం

ఉమ్మడి జిల్లాలోని జైనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. చైర్మన్‌గా సిర్పూర్(యూ)మండలం పాములవాడకు చెందిన కుడ్మెతవిశ్వనాథ్ రావును, వైస్‌చైర్మన్‌గా ఉట్నూర్ మండలం చెక్‌పోస్టు కొత్తగూడకు చెందిన బానోత్‌జైవంత్‌రావును నియమించారు. సభ్యులుగా తొడసం రాధాబాయి, పంద్రశేకు, ఆత్రం భుజంగ్‌రావు, మడా విక్రష్ణ, జాదవ్ లోకేందర్, మందాడి లింగు, ఆడ రాజ్ కుమార్, ఆత్రంలచ్చులను సభ్యులుగా నియమించారు.

టైలర్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలో 40 ఏళ్ళుగా టైలర్‌వృత్తినే నమ్ముకుని జీవనాన్ని కొనసాగిస్తున్న టైలర్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మండల టైలర్ యూనియన్ సభ్యులు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల విద్యుదాఘాతంతో గాయ పడిన బీమ్‌నగర్ కాలనీకి చెందిన మసురే వీరేందర్‌కు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను అంబేద్కర్ అసోసియేషన్ మండల నాయకులు కోరారు.

రుణాలను వినియోగించుకోవాలి : ఆర్ఎం ప్రభుదాస్


రుణగ్రహీతలకు తాళాలు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

ఆదిలాబాద్ అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ గ్రామీణబ్యాంక్ ఆదిలాబాద్ మెయిన్ శాఖ ఆధ్వర్యంలో అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం ప్రభుదాస్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా గృహ నిర్మాణ కొనుగోలు, మార్టిగేజ్ (తనఖా) వ్యాపార రుణాలు, వాహన కొనుగోలుకు రుణాలు పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కార్‌లోన్ తీసుకున్న రుణగ్రహీతకు తాళాలు అందించి శుభాకాం క్షలు తెలిపారు. అదే పలువురు వివిధ వ్యాపారాల కోసం రుణాలు పొందేందుకు తమ పేర్లను నమోదు చేసు కున్నారు. ఇందులో బ్యాంకు అధికారులు అబిదుల్లా, రవిచందర్‌రావు, వెంకటస్వామి, రాజేశ్‌కన్నా, సుబ్బారావు, దేవి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతులు

నేరడిగొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కౌలు రైతులను ఆదుకోవాలని రైతుస్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో రైతులు బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌ను కలిశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు స్వరాజ్యవేదిక జిల్లా అధ్యక్షుడు బొర్రన్న మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల్లో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో కౌలు రైతులను గుర్తిస్తామని రైతుభరోసా తదితర ప్రభుత్వ పథకాల్లో లబ్ధి అందిస్తామని, ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖలో కూడా ఈ విషయంపై హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాని ఖరీఫ్ పంట కాలం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించే ప్రక్రియ మొదలు పెట్టలేదని తెలిపారు. పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం కోసమే గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిం చడం జరిగిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం 20 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కు లను పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందితే ఆ బిల్లులను తమ దగ్గర సమర్పించి సీఎంఆర్ఎఫ్ అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.